22న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 22న కలెక్టరేట్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. మిల్క్ కూలింగ్ యూనిట్ ఇన్‌ఛార్జి పోస్టులకు బి.టెక్ ఫుడ్ టెక్నాలజీ, డైయిరీ సైన్స్ అర్హతలు కలిగి ఉండాలని, 5 బిఎంసియు కెమిస్ట్ పోస్టులకు బిఎస్‌సి కెమిస్ట్రీ అర్హత ఉండాలని తెలిపారు. 8 సూపర్వైజర్ పోస్టుల భర్తీకి బిఎస్‌సి అగ్రికల్చర్, డైయిరీ, ఫుడ్ టెక్నాలజీ అర్హత ఉండాలన్నారు. 5 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ ఆపరేటర్ పోస్టులకు ఐటిఐ ఎలక్ట్రికల్, అండ్ రిఫ్రిజిరేషన్ కోర్సుల్లో అర్హత ఉండాలని తెలిపారు. పై పోస్టులకు సంబంధించి ఆసక్తి ఉన్న అభ్యర్థులు పూర్తి వివరాలతో ఈ నెల 22న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో నిర్వహించే ఉద్యోగ మేళాలో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

రాజోలులో జనసేనాని ఎవరో..

- టికెట్ రేసులో గొల్లపల్లి అమూల్య
- పోటీలో ముగ్గురు అభ్యర్థులు

రాజేశ్వరరావు

దేవ వరప్రసాద్

అమూల్య

రమేష్ బాబు

ప్రజాశక్తి-రాజోలు

రాజోలులో రాజకీయాలు రసవత్తకరంగా మారాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజోలులో జనసేన పోటీ చేస్తుందని ప్రకటించడంతో ఆశావాహుల సంఖ్య పెరిగిపోతోంది.. సర్వేలు అన్నీ తనకు సానుకూలంగా ఉన్నాయని, తనకే అవకాశం దక్కుతుందని ఒకరు, అధినేత ఆశీస్సులు తనకే ఉన్నాయని, తానే గెలిచే అభ్యర్థిని అని మరొకరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాజోలు నియోజకవర్గానికి, జనసేన పార్టీకి మధ్య అవినాభావ సంబంధం ఉంది. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే జనసేన పార్టీ గెలిచిన ఏకైన స్థానం రాజోలు. ఈ ప్రాంత ప్రజలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రుణపడి ఉన్నానని పలుమార్లు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం రాజోలు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ పోటీ చేయబోతుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ నుండి గెలిచి అధికార వైసిపి గూటికి పరోక్షంగా వెళ్లిపోయిన ఎంఎల్ఎను తిరిగి అదే జనసేన పార్టీ అభ్యర్థి ఓడించేందుకు రాజోలు నియోజకవర్గంలో జనసైనికులు కంకణం కట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రకటనతో రాజోలు నియోజకవర్గంలో జనసేన పార్టీలో పోటీ చేసేందుకు ఆశావహుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.

గొల్లపల్లి అమూల్యకి టికెట్ ఇస్తే...!

రాజోలు నియోజక వర్గంలో 2019 జనసేన గెలిచిన స్థానం. ఎస్‌సి, ఒసి (కాపు) సామాజిక వర్గాని చెందిన ఎక్కువ ఒటర్లు రాజోలులో ఉన్నారు. టిడిపి కంచు కోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో గత పదేళ్లుగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు రాజోలులో పాగా వేశారు. దీంతో ఇటీవల రాజోలు టికెట్ టిడిపికి ఇవ్వాలని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. 2019లో జనసేన గెలిచిన స్థానం కావడంతో టిడిపి ఆశలు వదులుకుంది. దీంతో గొల్లపల్లి సూర్యారావు కుమార్తె గొల్లపల్లి అమూల్యకు రాజోలు జనసేన టికెట్ కెటాయిస్తే గెలుపు సునాయాసం అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అమూల్య భర్త బిసి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆ వర్గం నుండి మెజారిటీ ఓట్లు తెచ్చుకుంటుదన్న ధీమా జనసేన క్షేత్రస్థాయిలో ఉంది. గొల్లపల్లి అభిమానులు ఆ సామాజిక వర్గ ఒటర్లు, జనసేన ఓటర్లు మెజారిటీ ఓట్లు దక్కించుకునే అవకాశం అమూల్యకు ఉంది. దీనిపై క్లారిటీ వచ్చే వరకూ రాజోలులో టికెట్ కోసం పాట్లు తప్పెలా లేవు.

జనసేన టికెట్ కోసం తీవ్ర పోటీ...!

ఈ నియోజకవర్గ నుంచి జనసేన పార్టీ నుంచి ముగ్గురు టికెట్ రేసులో ఉన్నార. మాజీ మంత్రి, రాజోలు మాజీ ఎంఎల్ఎ గొల్లపల్లి సూర్యారావు కుమార్తె గొల్లపల్లి అమూల్య జనసేన తీర్థం పుచ్చుకుని మహిళకు ప్రాధాన్యత ఇవ్వాలనే కోణంలో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇటీవలే జనసేన అధిష్టానం, ముఖ్య నాయకులతో అమె మంతనాలు జరిపారు. రాజోలు నియోజకవర్గంలో చింతలమోరి గ్రామ సర్పంచ్ రాపాక రమేష్ బాబు తనకే సీటు వస్తుందని అంటున్నారు. రమేష్ బాబు వైద్య వృత్తిలో ఉండి స్వచ్ఛంద సంస్థల ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మూడేళ్ల నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. కోవిడ్ సమయంలో రాజోలు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో నిలబెట్టడంలో కీలకంగా వ్యవహరించారని చెబుతున్నారు. రాజోలుకే చెందిన రిటైర్డ్ ఐఎఎస్ దేవ వరప్రసాద్ చంద్రబాబు ప్రభుత్వంలో పని చేశారు. ప్రస్తుతం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమాలకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన కూడా ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరొకరు బొంతు రాజేశ్వరరావు గత ఎన్నికల్లో వైసిపి నుంచి పోటీ చేసి అనంతరం జనసేన పార్టీలో చేరారు. తనకే కచ్చితంగా సీటు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాజోలు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీని గెలిపించి తీరుతామని కంకణం కట్టుకుని జనసైనికులు పనిచేస్తున్నారు. సీటు అవకాశం దక్కితే గెలవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయంటూ ఆశావహుల సంఖ్య పెరిగిపోతోంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏ సమీకరణాల్లో సీటు కేటాయిస్తారో అనేది వేచి చూడాల్సిందే. వైసిపి అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు. కానీ ఇప్పటికే రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు తనకే టికెట్ ఇచ్చారని ప్రచారం మొదలుపెట్టారు.

భవనం ప్రారంభిస్తున్న ఎంపీ బోస్

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం కోటిపల్లిలో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సోమవారం ప్రారంభించారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్, జెడ్‌పిటిసిలు ఓబులనేని వరలక్ష్మి, వనుం సుబ్బారావు, మెర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపిపిలు పంపన నాగమణి, అంబటి భవాని, మాత భారతి, వైసిపి నాయకులు పెట్టా శ్రీనివాసరావు, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

21న మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలు భాషా సంబరాలు నిర్వహించనున్నట్లు శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక, తెలుగు రాష్ట్రాల అధ్యాపకుల సంఘం, కోనసీమ రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సాయి సంజీవిని ఆసుపత్రి ఆడిటోరియంలో ఈ సంబరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. సాహితీ వేదికలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మాతృ భాష విశిష్టతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, తెలుగు కవిత్వంలోని లఘు రూపాలైన నానీలు, హైకూలు, గాలిపటాలు, రెక్కలు, లక్క పిడతలు, వంటి ప్రక్రియలపై కవితల పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. శ్రీశ్రీ కళావేదిక కన్వీనర్ బివివి,సత్యనారాయణ, పసలపూడి సతీష్ విజేతలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు. సభను కవులు, సాహితీ మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్పందనలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరమే పరిష్కారించాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయి నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత తహశీల్దార్లు, ఎంపిడిఒలతో కలెక్టర్ వర్చువల్ విధానంలో సమీక్షించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 229 అర్జీలు వచ్చాయన్నారు. ఈ స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాల అమలు తీరు పట్ల అర్జీదారుల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, ట్రైనీ ఐపిఎస్ రోహిత్ కుమార్, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు, డిపిఒ వి.కృష్ణకుమారి, సాంఘిక సంక్షేమ శాకాధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, డిఎస్‌ఒ ఎ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రి

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. సోమవారం ఈదరపల్లిలో రూ.43.60 లక్షల నరేగా నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం-1 భవనాన్ని, రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం-2 భవనాలను, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అంబేద్కర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. వన్నెచింతలపూడిలో రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చిందన్నారు. సుపరిపాలన అందించే దిశగా సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మించి ప్రజలకు ఆయా సేవలను చేరువ చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక గ్రామ సచివాలయ వ్యవస్థకు భవనాలు అందుబాటులో తెస్తున్నట్టు చెప్పారు. తాగునీటి వసతులు మెరుగు పరిచే దిశగా మరిన్ని వాటర్ ట్యాంకులను అందుబాటులో తెచ్చి తాగునీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎఎంసి చైర్మన్ దంగేటి డోలామణి రుద్ర, సర్పంచ్ రాయుడు వరలక్ష్మి పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం

పట్టణంలోని ట్రాఫిక్ రద్దీ ఉండే హైస్కూల్ సెంటర్‌లో ప్రభుత్వ అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయడంపై దళిత సంఘాల జెఎసి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. గతంలో అంబేద్కర్ విగ్రహంతో ట్రాఫిక్ ఇబ్బందు తలెత్తుతాయని కొందరు హైకోర్టును ఆశ్రయించగా విగ్రహం నిలిపివేస్తూ స్టే ఇచ్చారన్నారు. ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాలను నెలకొల్పడంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని జెఎసి నాయకులు బొంతు రమణ తెలిపారు. దీనిపై అధికారులు స్పందించిన ఎడల చట్ట ప్రకారం ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభించిన సూర్యప్రకాష్

పిల్లి సూర్య ప్రకాష్ ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మరో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వైసిపి రామచంద్రపురం ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ సోమవారం కోటిపల్లి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తొలుత శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రచార రథానికి పూజలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు. మూడు ప్రచార రథాలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటిపల్లి నుంచి కె.గంగవరం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రచార ర్యాలీలో సూర్యప్రకాష్ మాట్లాడారు. సంక్షేమ పథకాలను కొనసాగించేందుకు వైసిపిని తిరిగి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసిలు ఓబులనేని వరలక్ష్మి, వనుం సుబ్బారావు, మెర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపిపిలు పంపన నాగమణి, అంబటి భవాని, మాత భారతి, డిసిఎంఎల్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు, వైసిపి నాయకులు తోకల శ్రీనివాస్, పంపన సుబ్బారావు, పంపన సత్యానందం, జుత్తుగ శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

మంజీరా ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్

గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం అధునాతన టెక్నాలజీతో వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ముందుకు రావడం హర్షణీయమని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై యువ వైద్యులు డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ మంజీరా దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన మంజీరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సోమవారం మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, స్థానిక ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన వైద్య సామగ్రిని పరిశీలించారు. అనంతరం మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడానికి కషి చేసిన డాక్టర్ సుధీర్ మంజీరా దంపతులను అభినందించారు. ఈ ప్రారంభోత్సవంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ బోసురాజు ఎంపిపి కోలా గంగా భవాని, డాక్టర్ శివకుమార్, డాక్టర్ మాధవి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ గంధం సాయి విశ్వాస్ డాక్టర్ కారెం రవితేజ, డాక్టర్ దొంగ సాయి కిరణ్ పాల్గొన్నారు.

కొబ్బరి వృక్ష మిత్రలకు శిక్షణ

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట ఉద్యాన పరిశోధన స్థానంలో కేంద్రం అధిపతి ఎస్‌బివి.చలపతిరావు, డాక్టర్ బి.రామానందం ఆధ్వర్యాన సోమవారం 27వ బ్యాచ్ కొబ్బరి వృక్ష మిత్రల శిక్షణ నిర్వహించారు. జిల్లాలో పెంకుపాటి గరువు, వానపల్లి, గంగలకుర్రు, పుల్లేటికుర్రు, అంబాజీపేట గ్రామాలకు చెందిన 20 మంది యువకులకు క్లైంబింగ్ పరికరం ఉపయోగించి కొబ్బరి చెట్టు ఎక్కే నైపుణ్యంపై శిక్షణ ఇచ్చారు. కొబ్బరిలో మేలైన రకాలు, విత్తన కాయలు ఎంపిక, అంశాలపై శాస్త్రవేత్త ఎ.కిరీటి అవగాహన కల్పించారు. కొబ్బరిని ఆశించే తెగుళ్ల, సమగ్ర యాజమాన్యంపై యాజమాన్య పద్ధతులపై వి.గోవర్ధనరావు, నీరజ వివరించారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడికి ఖండన

ప్రజాశక్తి-యంత్రాంగం

మండపేటలో వినతిపత్రం అందిస్తున్న పాత్రికేయులు

మండపేట అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై జరిగిన దాడిని పలువురు జర్నలిస్టులు ఖండించారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్ పద్మకు మండపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘ నాయకులు మాట్లాడుతూ విధినిర్వహణలో ఉన్న ఫోటోగ్రాఫర్‌పై దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘ నాయకులు రెడ్డి ఓమేష్, యార్లగడ్డ ప్రసాద్, వేమగిరి నూకరాజు, జి.గోపి, మల్లేశ్వరరావు, లక్ష్మీనారాయణరాజు, విక్రమరావు, సత్యన్నారాయణ, బాబి, రాజ్ కిరణ్, రమేష్, అర్జునరావు, ఐ.వెంకట్, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం ఫోటోగ్రాఫర్‌పై దాడిని మైనార్టీ బిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఖండించారు.

అంబాజీపేట ఫొటోగ్రాఫర్‌పై దాడి చేయడాన్ని ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర కోశాధికారి ఎం.శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు దేగల ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏడిద వెంకటేశ్వరరావు (పెద్దన్నయ్య), కోన సత్తిబాబు, ఎం.నీలకంఠం, బోయి రాంబాబు, ముద్దన సుబ్రహ్మణ్యం, టి.రాజా, తాటికాయల ధనరాజు, ఎం.నాగరాజు, జల్లి జార్జ్ విక్టర్, డి.సోమేష్, విత్తనాల కిషోర్, ఎం.రాజు పాల్గొన్నారు.

చొప్పెల్లలో గడ్డివాము దగ్ధం

ప్రజాశక్తి - ఆలమూరు

చొప్పెల్ల పంచాయతీ సమీపంలోని రక్షిత మంచినీటి ట్యాంక్ వద్ద రైతు సుంకర నాగేశ్వరావుకు చెందిన భారీ గడ్డివామి ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైంది. దీంతో రైతుకు భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. రూ.80 వేల పైబడి వ్యయంతో వరి గడ్డిని కొనుగోలు చేసి గడ్డిమేటు వేసుకున్నామని, ఆదివారం అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో క్షణాల్లో కాలి బూడిదయ్యిందని రైతు నాగేశ్వరరావు వాపోయాడు.

నేటి నుంచి భీమేశ్వరుని కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వివరాలు వెల్లడిస్తున్న ఇఒ తారకేశ్వరరావు

ప్రసిద్ధి గాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ శ్రీభీమేశ్వర స్వామి కల్యాణోత్సవాలు మంగళవారం నుంచి వారం రోజులపాటు నిర్వహించనున్నట్టు ఆలయ ఇఒ తారకేశ్వరరావు తెలిపారు. ఏటా నిర్వహించే కల్యాణోత్సవాలు వారం రోజులపాటు యాత్రికులను అలరించనున్నాయి. 20వ తేదీ రాత్రి 10.25 గంటలకు స్వామివారి కళ్యాణం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ వేదికపై వేద పండితులు దేవులపల్లి ఫణి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. కల్యాణోత్సవాలకు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఎలు ప్రజాప్రతినిధులను ఆహ్వానించామని ఇఒ తెలిపారు. 21న స్వామి వారి నగరోత్సవం, 22న సదస్యం, 23 మధ్యాహ్నం రథోత్సవం, 24న శ్రీచక్రస్నానం గ్రామోత్సవం, వసంతోత్సవం, 25న సప్త గోదావరిలో తెప్ప ఉత్సవం, 26న శ్రీ పుష్పోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

ప్రయివేటు స్కూళ్లలో 25 శాతం ఉచిత సీట్లు

ప్రజాశక్తి-కొత్తపేట

2024-25 విద్యా సంవత్సరంలో విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశానికి 25 శాతం సీట్లు ఉచితంగా పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఎంఇఒ ఎం.హరిప్రసాద్ తెలిపారు దీనిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రకటన వెలువడిందని ఆయన తెలిపారు. ఈ విషయమై ప్రయివేట్ పాఠశాలల కరెస్పాండెంట్స్‌కు ప్రధానోపాధ్యాయులకు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. గుర్తింపు పొందిన అన్ని ప్రయివేట్ పాఠశాలలు ఆన్‌లైన్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఫిబ్రవరి 20వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 23న, మార్చి 14వ తేదీ వరకు విద్యార్థులు అప్లికేషన్‌లు వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

వాలంటీర్లతో ఇంటికే సంక్షేమం

ప్రజాశక్తి- మామిడికుదురు, రామచంద్రపురం

మామిడికుదురులో వాలంటీర్లకు సత్కారం

లంచాలు, వివక్ష లేకుండా ప్రభుత్వం అందిసున్న సంక్షేమం, సేవలను ఇళ్ల వద్దకే వాలంటీరు అందిస్తున్నారని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ చెప్పారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి కుసుమ వనజకుమారి అధ్యక్షతన నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంకులో పురస్కారాలు అంజేసి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఒక్కరికీ వివరించి వైసిపి ప్రభుత్వం మళ్లీ విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కశిరెడ్డి అంజిబాబు, పెదపట్నం సర్పంచ్ గుబ్బల దుర్గ, ఎంపిటిసిలు నెల్లి దుర్గాప్రసాద్, బొంతు నీలిమ, జాలెం అనూష, పిఎసిఎస్ చైరపర్సన్‌లు కటకంశెట్టి ఆదిత్య, యువివి.సత్యనారాయణ, జి.కృష్ణమూర్తి, తులా గోపాలకృష్ణ, పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ వాంటీర్లకు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, ఎంపిడిఒ శ్రీనివాసులు, వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి పాల్గొన్నారు.

బర్డ్ ఫ్లూపై ఆందోళన అవసరం లేదు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో బర్డ్ ఫ్లూకి సంబంధించిన ఎటువంటి లక్షణాలూ లేవని జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరావు తెలిపారు. పక్షుల్లో ఏవిధమైన మరణాలు ఇప్పటి వరకు నమోదు కాలేదన్నారు. ఇది మనుషులకు సంక్రమించే వ్యాధి కాదని, అందువల్ల ప్రజలు భయాందోళనకు గురి కావలసిన అవసరం లేదన్నారు. కోనసీమ జిల్లాకు ఇటువంటి వ్యాధులు అంత త్వరగా సంక్రమించే అవకాశం లేదని, అయినప్పటికీ ముందు జాగ్రత్తలు, చర్యలు తీసుకుని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. కోళ్ల ఉత్పత్తులైన చికెన్, కోడి గుడ్ల ద్వారా ఈ వ్యాధి సంక్రమించే అవకాశం లేదన్నారు.

కార్టూ'నిజం'



ఇవి 'అతిసార' బాధితుల వార్డులయ్యా...
'అతిగా సారా' పేషెంట్ల వార్డు అటు వైపు..!

మహిళల అభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి-ఆలమూర

మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. జొన్నాడలో సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు తాడి మెహర్ ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ ఆసరా నాలుగోవిడత రుణమాఫీ నగదు జమ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జొన్నాడ, ఆలమూరు, గుమ్మిలేరు, పెనికేరు, మూలస్థానం గ్రామాలకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలకు ఎంఎల్ఎ జగ్గిరెడ్డి రుణమాఫీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం ముందుకెళ్లోందన్నారు. మహిళలపై వడ్డీ భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తే ఆ కుటుంబం ఉన్నతంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎజిపి నామాల శ్రీనివాస్, సర్పంచులు గుణ్ణం రాంబాబు, నాతి లావణ్య కుమార్ రాజా, నెక్కంటి వెంకటరాయుడు, వనుం చిన్నావతి జార్జిబాబు, దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు, పాల్గొన్నారు.

టార్గెట్లపై తపాలా ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి-మండపేట

బలవంతపు టార్గెట్లతో గ్రామీణ తపాలా ఉద్యోగులంతా భయభ్రాంతులకు గురవుతున్నారని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు. సోమవారం మండపేటలో నిర్వహించిన సభలో సంఘం ఉపాధ్యక్షుడు బి.వీరయ్య చౌదరి, కార్యదర్శి కోశాధికారులు ఎస్వివి.మునేశ్వరరావు, వై.కామేశ్వరి మాట్లాడారు. టార్గెట్ల కారణంగా ఉద్యోగులంతా అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సొంత డబ్బులు వేయలేని పరిస్థితిలో ఉద్యోగులున్నారని, చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న తమకు బలవంతపు టార్గెట్లు గుదిబండగా మారాయన్నారు. పిల్లా నాగేశ్వరరావు, ఎస్.సత్యనారాయణస్వామి, జిపి ప్రసాద్, జి.రామకృష్ణ చౌదరి, సత్యనారాయణమూర్తి, కె.రామబ్రహ్మం, గట్టి వెంకటేశ్వరరావు, ఎం.విజయ్ ప్రసంగించారు.

ఇళ్ల పట్టాలు ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండలంలో 17 గ్రామపంచాయతీల్లో అన్ని పంచాయతీల్లో అర్హులైన అందరికీ జగనన్న ఇళ్ల పట్టాలు ఇచ్చి తమ ఒక్క గ్రామంలో నిరుపేదలైన తమకు ఒక్క ఇళ్ల పట్టా కూడా ఇవ్వలేదంటూ విలసవిల్లికి చెందిన లబ్ధిదారులు సోమవారం అమలాపురం స్పందనలో కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం అందజేశారు. జగనన్న ఇళ్ల పట్టాలు ఇచ్చే సమయంలో తమ గ్రామంలో ప్రభుత్వ భూమిని సంబంధిత అధికారులు గుర్తించారన్నారు ఆ భూమిలో 90 మందికి పట్టాలు ఇవ్వవచ్చని నివేదిక ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ ఆ భూమిని కొంతమంది రైతులు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని, వారు అప్పట్లో పైరవీలు జరిపి ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. దీని కారణంగా తమ గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అధికారులు 90 మంది లబ్ధిదారులకు విలసవిల్లిలో కాక పక్క గ్రామంలో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు సిద్ధపడ్డారని తెలిపారు.

నేరాలు ఘోరాలు

చర్చి దగ్ధంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

చర్చి దగ్ధం చేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని వద్దిపర్రు గ్రామం ఆర్ అండ్ బి రోడ్డు చెంతనే ఉన్న కాలువ పక్కన బైబిల్ మిషన్ చర్చిలోకి గుర్తుతెలియని దుండగులు ఆదివారం అర్ధరాత్రి ప్రవేశించి, విలువైన సామగ్రిని ధ్వంసం చేసి నిప్పు పెట్టారు. దీంతో చర్చి దగ్ధమయ్యింది. చర్చి పాస్టర్ మోజెస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

ప్రజాశక్తి - సీతానగరం

పెదకొండేపూడి గ్రామంలో బాలిక సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పూరిగుడిసెలో వీరతో ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాని పోలీసులు చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీకాంత ఈన బిడ్డను అదే గ్రామానికి చెందిన హనుమంతలు హర్షమ్మకు పెంపకానికి ఇచ్చారు. అప్పటి నుంచి బాలికను వారే పెంచుకుంటున్నారు. సోమవారం బాలిక ఈరేటి వసంత(5) ఎప్పటిలానే గ్రామంలో పాఠశాలకు వెళ్లింది. మధ్యాహ్న భోజనం అనంతరం పాఠ్యపుస్తకాల నిమిత్తం ఇంటికి వెళ్లిందని పాఠశాల ఉపాధ్యాయులు చెబుతున్నారు. అనంతరం ఆమె వీరతో ఉరివేసుకుని కనిపించింది. బాలిక మృతిపై స్థానికులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపుసావరం వినాయకుడి గుడి సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కొప్పిశెట్టి శ్రీనివాసరావును అరెస్టు చేశామని సిఐ బి.తులసీధర్ తెలిపారు. రూ.910 విలువైన 7 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సిఐ మాట్లాడుతూ ఎవరైనా కోడి పందేలు, పేకాట, సారాయి, మద్యం అక్రమ అమ్మకాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ బి.ఎన్ దుర్గాప్రసాద్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

హత్యాయత్నం కేసులో నలుగురికి జైలు

ప్రజాశక్తి - కాకినాడ

డ్రైనేజీకి సంబంధించిన వివాదంలో ఇద్దరిపై మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేసిన నలుగురికి కాకినాడ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి ఎంవిఎస్.పద్మజ జైలు శిక్ష జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ వైఆర్.శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. 2020లో ఇంటి సరిహద్దు వద్ద డ్రైనేజీ విషయంలో ఏర్పడిన వివాదంలో కాకినాడ అర్బన్ గోడారిగుంట సీతారామ నగర్‌కు చెందిన తల్లిబోయిన వెంకన్న, అతని బావమరిది కటారి శ్రీనులపై గొల్లపల్లి దుర్గ, కొండ వెంకటేష్, గొల్లపల్లి రమణ, కొండ మాణిక్యం గునపంతో దాడి చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయిలకు న్యాయమూర్తి 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.3 వేలు జరిమానా విధించారు.

ఉప్పుటేరులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మూలపేట ఉప్పుటేరులో స్నానానికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు... విశాఖపట్నం గాజువాకకు చెందిన షేక్ మౌలా అలీ(22) ఆదివారం స్నేహితులతో కలిసి పొన్నాడలో ఉన్న బషీర్ బేబీ ఉరుసు ఉత్సవాలకు హాజరయ్యారు. మూలపేటలో ఉన్న ఉప్పుటేరు వద్దకు స్నేహితులతో వెళ్లి దిగి ప్రమాదవశాత్తూ మునిగిపోయి మృతి చెందాడు. స్నేహితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామి నాయుడు తెలిపారు.

ఆర్‌టిసి బస్సు బోల్తా

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని కత్తిపూడి పాత చెక్‌పోస్ట్ వద్ద తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్‌టిసి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం విశాఖ నుంచి భద్రాచలం వెళుతున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సు మార్గమధ్యలో కత్తిపూడి పాత చెక్‌పోస్టు వద్ద బస్సు డ్రైవర్ అకస్మాత్తుగా బిపి డౌన్ అవ్వడంతో బస్సును ఆపే ప్రయత్నంలో రోడ్డు పక్కకు ఒరిగి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు బోల్తా పడిన బస్సు నుంచి ప్రయాణికులను బయటకు లాగి రక్షించారు. డ్రైవర్‌ను 108లో ఆసుపత్రికి తరలించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

టిడిపి శంఖారావం యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పట్టణం 6, 7వ వార్డుల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ ఎన్నికల శంఖారావం యాత్రను టిడిపి అమలాపురం ఇన్‌ఛార్జి అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ప్రారంభించారు. యాత్రలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, పొలమూరి ధర్మ పాల్, కర్రి రామస్వామి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, జిల్లా రైతు అధ్యక్షుడు మెట్ల మహాలక్ష్మి ప్రభాకర్, చిక్కాల గణేష్, నల్లా స్వామి, అధికారి బాబ్జి, బొర్ర వెంకటేశ్వరరావు, బొర్రా ఈశ్వరరావు, జంగా అబ్బాయి వెంకన్న, వలవల శివరావు, బత్తుల ప్రసాద్, పెదిరెడ్డి రాము పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అలమూరు

హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే, టైక్వాండో, కుంగ్‌ఫూ పోటీలలో అలమూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు తెలిపారు. బాలికల కటాస్ విభాగంలో కట్టా అనుశ్రీ కార్తిక్ సిల్వర్ మెడల్, బాలుర అండర్ 14 విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్ సిల్వర్ మెడల్, కొత్తూరు సెంటర్ శ్రీ విద్యా పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఇండిపల్లి మహిమాకర్ గోల్డ్ మెడల్, రావులపాలెం సెయింట్ పాట్రిక్స్ ఆకాడమీ విద్యార్థులు అండర్ 14 బాలికల యుద్ధ విభాగంలో పిమ్మలపాటి సుస్మాంజలి గోల్డ్ మెడల్, కటాస్ విభాగంలో సిల్వర్ మెడల్, అండర్ 14 బాలుర విభాగంలో కాసిబోట్ల షణ్ముఖ్ శర్మ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులను శ్రీవిద్యా పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ బొబ్బా ఆదినారాయణ, సెయింట్ పాట్రిక్స్ స్కూల్ ప్రిన్సిపల్ సోలమన్ రాజ రాజన్, కోచ్ వెంకటలక్ష్మి తదితరులు అభినందించారు.

రోడ్డుపై బైఠాయించిన క్రైస్తవ సంఘాల నాయకులు

చర్చి దగ్ధంపై క్రైస్తవ సంఘాల ఆందోళన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వద్దిపర్రులో చర్చిని దగ్ధం చేసిన సంఘటనపై మండలంలోని క్రైస్తవ సంఘాలు సోమవారం ఆందోళన చేపట్టాయి. ఆర్ అండ్ బి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దుండగులను గుర్తించి అరెస్టు చేసే వరకూ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వద్దిపర్రులోని గ్రామంలో కాలువ రేవు పక్కన 12 ఏళ్లగా పాస్టర్ దాసరి మోజేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైబిల్ మిషన్ చర్చిని కొంతమంది దుండగులు ఆదివారం అర్ధరాత్రి దగ్ధం చేయడం దారుణం అన్నారు. దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం

దేశవ్యాప్తంగా 6 నుంచి 10వ తరగతుల విద్యార్థులకు నిర్వహించిన క్యాట్ లెవెల్-2 పరీక్షా ఫలితాల్లో అమలాపురం శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. ఈ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు 12 క్యాష్ ప్రైజులు, 88 గోల్డ్ మెడల్స్, 88 మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వసు విద్యార్థులను అభినందించారు. శ్రీచైతన్య విద్యా ప్రణాళిక, ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రీజినల్ ఇన్‌ఛార్జి పి.శ్రీనివాస్, జోనల్ కో ఆర్డినేటర్ వివి.శ్రీకాంత్, డీన్ టి.శ్రీనివాస్, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి జి.శ్రీనివాస్, ఎం ఇన్‌ఛార్జి అరవ శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరాఠా స్వతంత్ర రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి శివాజీ ఘన నివాళులు అర్పించారు. అనంతరం శివాజీ జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

వెంకన్న ఆభరణాల తనిఖీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి బంగారం, వెండి ఆభరణాలను సోమవారం దేవాదాయ శాఖ ఉప కమిషనర్ అల్లు వేంకట దుర్గ భవాని, ఇఒ కిషోర్ కుమార్ సమక్షంలో ఆలయ ముఖ మండపంలో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ రాత్రి వరకూ కొనసాగింది.

నేటి నుంచి పాళమ్మ విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి -మామిడికుదురు

ఈదరాడ గ్రామ దేవత శ్రీ పాళమ్మ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు మంగళవారం నుంచి ఈ నెల 23వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ఆలయ పునఃనిర్మాణ సారథి వై.శ్రీరామమూర్తి తెలిపారు. శిథిల ఆలయాన్ని పూర్తిగా తొలగించి దాతలు అందించిన రూ.90 లక్షల విరాళాలతో ఆలయాన్ని అధునాతనంగా నిర్మించమన్నారు.

నేటి నుంచి వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం

ప్రజాశక్తి-కొత్తపేట

శ్రీ మందేశ్వర స్వామి దేవస్థానం క్షేత్రపాలకులు శ్రీవేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవములు మంగళవారం నుంచి ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ సహాయ కమిషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు.కావున అందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరుచున్నామన్నారు.

21న మండపేటలో జయహో బిసి

ప్రజాశక్తి -మామిడికుదురు

ఈ నెల 21న అమలాపురం పార్లమెంట్ స్థాయి జయహో బిసి కార్యక్రమం మండపేటలోని సూర్య ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించనున్నట్టు జెడ్‌పి మాజీ చైర్మన్ నామన రాంబాబు, గంటి హరీష్ మాధుర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి గన్నవరం నియోజకవర్గంలోని బిసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రొటోకాల్‌పై గౌరవంగా మెలిగాము

ప్రజాశక్తి-మండపేట

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జోగేశ్వరరావు

ప్రొటోకాల్ విషయంలో గౌరవంగా మెలిగింది తామేనని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లమిల్లి వీర్రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. గత కౌన్సిల్ సమావేశాల్లో కౌన్సిలర్ రెడ్డి రాజబాబు జన్మభూమి కమిటీ సభ్యులు, కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వడం లేదని చెప్పడంతో వారిని మందలించి సమాచారం ఇవ్వాలని సూచించామని చెప్పారు. రెండు రోజుల క్రితం రాజబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. నియోజకవర్గవ్యాప్తంగా విద్యుత్ మరమ్మతుల కోసం రూ.5 కోట్లు మంజూరయ్యాయంటే వివరాలు తెలపమంటే డొంకతిరుగుడు సమాధానాలు చెప్పడం సరికాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివద్ధి నేటి వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి నాయకులు గుండు వీర తాతరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజల సౌలభ్యం కోసం ఈ నెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నాలుగు రోజులపాటు నగరంలోని 9 ప్రాంతాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌లోని డాక్యుమెంట్ అప్‌డేట్, మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఈ శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఆధార్‌కు మొబైల్ నెంబర్, మెయిల్ ఐడీ అనుసంధానం, బయోమెట్రిక్ అప్‌డేట్(ఫొటో, ఐరిష్ , వేలిముద్ర), పేరు, పుట్టిన తేదీలు, చిరునామాల్లో మార్పులు, కొత్త ఆధార్ నమోదు, ఆధార్ డౌన్‌లోడ్ చేసుకోవడం వంటి సేవలను ఈ శిబిరాల్లో పొందవచ్చునన్నారు. ఆయా సేవలకు సంబంధించి నిర్ణీత సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎఎంటి ఫిజియోథెరపీ సెంటర్‌లో నందు సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ పి.శ్రీరామ్‌మూర్తి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మరాట్వాడా సామ్రాజ్యాన్ని స్థాపించి ఔరంగజేబు అరాచకాలకు వ్యతిరేఖంగా పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ బాబు, ప్రాబోలు స్వామి, పులి ప్రసాద్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P. No. 8/2024

Between:
Guthula Satyanarayana @ Sathibabu S/o. (Late) Apparao, Aged 58 Years, Occupation Nil, R/o. D.No. 69-6-68, Somalla Street, New Gaigolupadu, Kakinada Rural, KSCJ ...Petitioner
and
Vasamsetti Lakshmi, W/o. Sathibabu, Aged 53 Years, Housewife, R/o. D.No. 69-6-55/74, Gaigolupadu, Kakinada Rural, KSCJ ...Respondent

శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం యావన్మందికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పిటీషనర్, రెస్పాండెంట్ తాలూకు బాకీ ఇవ్వలేనని, కావున వానిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చెయ్యమని పిటీషన్ దాఖలు చేసియున్నారు. మీ హాజరు నిమిత్తం **ది.06-03-2024 తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి మీకు అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. సదరు విషయమై ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలుపుకొనవచ్చును.

మురమళ్ళ సత్యనారాయణ, అడ్వకేట్
డో.నెం. 11-227, శ్రీ సాయి వెంకట దుర్గ నిలయం,
వెంకట రమణ నగర్, ఇంద్రపాలెం,
కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 98660 06535

పెన్షన్ పుస్తకము మరియు పాన్ కార్డు పోయినవి

కొవ్వూరు కాపురస్తురాలు శ్రీమతి సాలి సంతోషం, W/o. గోపాలరావు తెలియజేసుకొనునది. నా భర్త సాలి గోపాలరావు ది. 01-01-2024వ తేదీన మరణించినారు. ఈ కారణంగా మా కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్న ఇంటి నుండి వేరే ఇంటికి మారిన సందర్భంగా నా భర్త పెన్షన్ సంబంధించిన పిపిఒ నెం. 20-031272/ఎస్‌పి పెన్షన్ పుస్తకము మరియు పిడిఎన్-సిఎల్‌డిపిఎస్ 7672ఎ నెంబరుతో గల పాన్‌కార్డు పోయినవి. ఈ పెన్షన్ పుస్తకము, పాన్ కార్డు దొరికినవారు ఈక్రింది తెలియపరచిన చిరునామాకు సమాచారం అందించాల్సిందిగా కోరుతున్నాము.

అడ్రస్సు: శ్రీమతి సాలి సంతోషం
W/o. గోపాలరావు, డోర్ నెం. 12-7-4
కిలానివారి వీధి, 13వ వార్డు
కొవ్వూరు, సెల్: 9948994619

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, అమలాపురం వారి కోర్టులో
E.P. 46/2019, O.S. 235/2015

Between:
పడాల వెంకటరెడ్డి -పిటీషనర్లు
AND
కుందెం పార్వతి and Anothers -రెస్పాండెంట్లు
To:
2) కుందెం నాగ ఫణీంద్ర సుబ్బారావు, S/o. లేటు సత్యనారాయణ, చిన చంద్రాపురం, బండారులంక, అమలాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. *-2వ రెస్పాండెంటు/ JDr*

దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్.ల స్వాధీనములో ఉన్న E.P. పిటిషను షెడ్యూలు ఆస్తి వేలం వేయించి వసూలు యిప్పించవలసినదిగా పిటిషనరు తమ కోర్టులో Execution Petition దాఖలు చేసినారు. 2వ రెస్పాండెంటుకు Order 21 R 66 CPC Notice నిమిత్తం 23-2-2024 సం॥ తేదీ వాయిదా అయివున్నది. **ది. 23-2-2024 సం॥ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** 2వ రెస్పాండెంటు పై కోర్టులో స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, Now డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, బండారులంక గ్రామపంచాయతి, బండారులంక గ్రామం జిరాయితీ Dry మెరక R.S. No. 13/3, 0-02 1/2 Cents, out of full Ac. 3-63 cents and in R.S. No. 17/2, 0-01 1/2 cents మొత్తం 0-04 సెంట్లు, అందలి యిల్లు, ఇంటి నెంబరు 8-15 నకు హద్దులు.

తూర్పు: రోడ్డు. **దక్షిణం:** పడవల సుబ్రమణ్యం యిల్లు. **పడమర:** కందిబోటి ప్రజల భూమి. **ఉత్తరం:** లక్కింశెట్టి వెంకటేశ్వరరావు స్థలం షెడ్డు. యీ హద్దుల మధ్య స్థలం, అందలి నానా ఫలవృక్షములు, ఎలక్ట్రికల్ ఫిటింగు, ద్వార బంధములు, ద్వారమార్గములు సర్వం సహా.

కె.ఎస్.సర్వేశ్వరరావు
అమలాపురం — పిటిషనరు తరపు న్యాయవాది
19-2-2024 — అమలాపురం

తృతీయ స్థానంలో కాకినాడ ఖోఖో జట్టు

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడ రాష్ట్ర స్థాయి పోటీల్లో కాకినాడ బాలికల ఖోఖో జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. నగరంలోని జయప్రకాష్ నగర్ సచివాలయం-3కి చెందిన ఖోఖో బాలికల జట్టు సోమవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిన జట్టు సభ్యులను కోచ్‌ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం జిల్లా ఉద్యాన శాఖ అధికారి జివివివి.ప్రసాద్ రావు, పి.అప్పలనాయుడు, వి.సతీశ్ కుమార్, ఖోఖో శిక్షకుడు ఎం.వాసు పాల్గొన్నారు.

బాలికల రక్షణ, విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

చిన్ననాటి నుంచి బాలికల సంరక్షణకు, వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సాయపడేలా అవగాహన పెంచాలని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ ఎస్.ఉమాదేవి అన్నారు. సోమవారం మండలంలోని జె.తిమ్మాపురం కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన భేటీ బచావో - బేటి పడావో సదస్సుకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు వివక్షతకు తావు లేకుండా అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందినప్పుడే దేశం అన్ని రంగాల్లోనూ పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ సదస్సులో ఎంఎల్‌హెచ్ పి.జ్యోతిప్రవీణ, వెల్ఫేర్ అసిస్టెంట్ కే. పరంజ్యోతి, మహిళా పోలీసు జి.లీలా, అంగన్‌వాడీ వర్కర్లు సత్యవతి, యేసురత్నకుమారి, హెల్పర్లు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

రెండు పేర్లు నాకు సంబంధించినవే

నిడదవోలు మండలం, డి.ముప్పవరం, డి.నెం.3-87-1రు కాపురస్తుడు ముప్పిడి కుటుంబరావు అను నాపేరు అన్నికార్డులలోను అనగా నా యొక్క ఆధార్ కార్డు నెం.8963 9804 8564లోను మరియు నా యొక్క గుర్తింపు కార్డు ఇతరేతర అన్ని కార్డులలోను నా పేరు ముప్పిడి కుటుంబరావు అని నమోదు కాబడియున్నది. కాని నా యొక్క పాస్‌పోర్టు నెం.జి6030948లో ముప్పిడి కోటుంబరావు అని నమోదు కాబడియున్నది. కావున ఈ రెండు పేర్లు అనగా **ముప్పిడి కుటుంబరావు (అలియాస్) ముప్పిడి కోటుంబరావు** పేర్లు నాకు సంబంధించినవే అని తెలియజేయు చున్నాను.

ఫోన్: 8712196455

No.1062/PW/EE/DB/YNM/2023-24
GOVERNMENT OF PUDUCHERRY
PUBLIC WORKS DEPARTMENT
YANAM - 533 464

PRESS NOTICE FOR e-Tender

Date: 19-02-2024

On behalf of the President of India, tenders are invited through e-Tendering by the Executive Engineer, Yanam Division, Public Work Department, Yanam for the following works from eligible firms/ Contractors registered with P.W.D., Puducherry. **The contractor/firms after purchasing the Digital Signature Certificate** can only be able to download the Press Notice, Notice Inviting Tender and other related documents and upload the bid document online by verifying the Tender Number assigned for each work from **https://pudutenders.gov.in**

Tender No.	Name of work	Approximate Estimated Cost (₹)	Earnest Money Deposit (₹)	Eligibility of Contractors	Cost of Tender Schedule	Time Allowed
170/EEY/ 2023-24	Maintenance of Augmentation of Water Supply Scheme at Yanam region from the Reservoir of Sir Arthur Cotton Barrage at Dowlaiswaram, Andhra Pradesh from 01-04-2024 to 31-03-2025 **(2nd Call)**	₹16,70,728/- (inclusive of GST)	₹ 33,415/-	The Contractors/ Firms shall Possess **PF** Registration **ESI** Registration and experience in Similar maintenance works	₹ 500/- + GST @ 5%	12 (Twelve Months)
171/EEY/ 2023-24	Supplying of 200 KVA Diesel Generator to the Govt. General Hospital, Yanam and Providing Cables, Wiring and allied works to the newly erecting 200 KVA Diesel Generator to the Govt. General Hospital, Yanam **(6th Call)**	₹16,38,550/- (inclusive of GST)	₹ 32,771/-	Class-IV & above/ Authorized Dealers/ Agencies/ and Grade-A&B License issued by Electricity Department, Puducherry	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
172/EEY/ 2023-24	Construction of CC drain from New GLR to Sri Ganapathi temple junction road in Kanakalapeta Village, Yanam **(2nd Call)**	₹21,56,900/- (inclusive of GST)	₹43,138/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	04 (Four Months)
173/EEY/ 2023-24	Widening and Improvements to the road leading to Adi-Andhrapeta from Main road in Kanakalapeta Village, Yanam **(2nd Call)**	₹20,81,383/- (inclusive of GST)	₹41,628/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	04 (Four Months)
174/EEY/ 2023-24	Facelift and other Improvement works to the VVIP Suite, Yanam	₹10,99,442/- (inclusive of GST)	₹21,989/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
175/EEY/ 2023-24	Laying BT road for the main road at Alluri Seetharamaraju Nagar, Ganapathi Nagar, Mettacuru, Yanam **(2nd Call)**	₹ 7,77,094/- (inclusive of GST)	₹ 15,542/-	Class V and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
176/EEY/ 2023-24	Urgent Repairs to Ladies toilet and sump at Seagulls Restaurant in Yanam	₹ 9,15,630/- (inclusive of GST)	₹ 18,313/-	Class V and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
177/EEY/ 2023-24	Urgent Repairs to the Old block of Dr. K.R.Narayanan Govt. High School, Dariyalathippa, Yanam **(2nd Call)**	₹ 5,66,503/- (inclusive of GST)	₹ 11,330/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
178/EEY/ 2023-24	Supplying and spreading of stone aggregate inside the transformer yards at 132/33 & 11 KV Sub-Station, Yanam	₹ 5,19,093/- (inclusive of GST)	₹ 10,382/-	Class V and above	₹500/- + GST @ 5%	02 (Two Months)
179/EEY/ 2023-24	Augmentation of drinking water supply to the Dhanalakshmi Nagar at Kanakalapeta, Yanam	₹ 4,74,327/- (inclusive of GST)	₹ 9,487/-	Class V and above	₹500/- + GST @ 5%	02 (Two Months)
180/EEY/ 2023-24	Supplying and fixing LED Street light fittings to the existing poles from YSR Statue to NH-216 and LED flood lights, Yanam **(4th Call)**	₹ 3,92,114/- (inclusive of GST)	₹ 7,842/-	Grade-A&B License issued by Electricity Department, Puducherry.	₹500/- + GST @ 5%	02 (Two Months)
181/EEY/ 2023-24	Providing Cross bund across the drainage channel at Aratikayalanka pump house during the year 2023-24 in Yanam.	₹ 3,80,748/- (inclusive of GST)	₹ 7,615/-	Class V and above	₹ 500/- + GST @ 5%	07 (Seven Months)
182/EEY/ 2023-24	Providing RCC Cover slabs over the main drain from New GLR to Kona street and Old School road junction in Kanakalapeta in Yanam **(3rd Call)**	₹ 3,76,914/- (inclusive of GST)	₹ 7,538/-	Class V and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
183/EEY/ 2023-24	Providing 75mm dia PVC drinking water supply line in the street opposite to Bharat Matha statue from beach road in Yanam.	₹ 2,16,442/- (inclusive of GST)	₹4,329/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
184/EEY/ 2023-24	Providing 20 HP submersible motor Pumpset at Sump No.1 Francethippa water works in Yanam **(2nd Call)**	₹ 1,69,183/- (inclusive of GST)	₹3,384/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
185/EEY/ 2023-24	Providing 20 HP submersible motor Pumpset at 1.00 Lakh Litres Sump Kanakalapeta water works in Yanam **(2nd Call)**	₹ 1,59,803/- (inclusive of GST)	₹3,196/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)

i) Availability of NIT from website **10.00 A.M on 20-02-2024 to 4.00 P.M on 26-02-2024**
Closing time for submission of e-tender : **26-02-2024 / 4.00 P.M**
ii) Date and Time of opening of tender : **27-02-2024 / 10.00 A.M.**

The Executive Engineer, Yanam Division, PWD, Yanam reserves the right to change the opening time and date of the tender for administrative reason by notifying the same in the website.

Tender schedule can be downloaded and submitted online through the website only by those contractors/ firms who are having Digital signature Certificate and **the tender schedules cannot be purchased from the Office of the Executive Engineer, Public Works Department, Yanam by remitting the cash in the Office of the Executive Engineer and no pre request for issue of tender schedules will be entertained in the Office of the Executive Engineer.**

The contractors who had downloaded the Tender Schedule from the website shall submit the Tender Schedule through online before the scheduled time of submission. **(No-tender schedule to be sealed and brought to the Office of the Executive Engineer for placing in the Tender box). The contractor shall submit EMD and cost of tender schedule on or before 26-02-2024 at 4.00 P.M through online by Internet banking / NEFT / RTGS modes only for which Necessary challan will be available in the website.**

Submission of EMD and Cost of Tender Document should be credited as detailed below:

The Contractor shall remit EMD and Cost of tender schedule on or before the closing date and time for submission of tender through online by Internet Banking of NEFT / RTGS modes. In Internet banking, bidders shall make payments using his / her internet banking enable account with any of the banks listed in the Annexure enclosed. The Payments gateway will display a list of banks wherein the bidder has to choose his / her bank. Upon selection, the bidder will be taken to the login page of his / her bank. The bidder has to login and proceed for paying the tender fees/ EMD. If the transaction is successful, system will be redirected to the e-Tendering portal for submission of bid.

To facilitate bidders who do not have internet banking facility, payment can be made offline through NEFT / RTGS mode. In this opinion, the contractor has to take printout of the NEFT / RTGS payment challan Auto-generated by the system and visit his / her bank to remit the requisite amount. Once payment is received in the pooling account the bidders will be able to proceed for bid submission by feeding the Unique Transaction Reference (UTR) number in the e-procurement portal.

It is advised that the bidders are advised to make payment one day in advance for validation purpose. ICICI Banks shall handle the queries of the bidders regarding online payment.

On the scheduled time and date of opening, the Executive Engineer authorizes the opening of tenders on the notified time. Contractor can access the particulars, after opening of e-tender in the web site. The Department will not liable for any delay in submission of e-tender.

A copy of the enlistment of contractor license issued by the competent authority (i.e.) copy of Registration should be scanned and uploaded.

A copy of GST registration should also be uploaded.

If the opening day of tender happens to be a Public Holiday the same will be opened on next working day.

The Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam reserves the right to reject any or all the tenders without assigning any reason thereof.

The work is covered under Puducherry Goods and Services ACT 2017 and hence the contractors, Authorized Firms/ Dealers are requested to quote the rates including the effect of GST, Additional/ Separate claim for GST will not be entertained on any account after the award of work. The payment is also liable for TDS as instructed by the Commercial Tax Department based on GST.

The contact details of the Local help desk e-procurement cell, 3rd floor, A Block, Chief Secretariat, Puducherry, in Phone Nos. 0413-2220225 / 0413-2220262.

Sd/- **EXECUTIVE ENGINEER**
YANAM DIVISION, P.W.D., YANAM